టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
అక్టోబర్ 2026
Vol. VIII, Issue 46

# ఆసియా క్రీడల వేదికపై...





## T-SAT LAST WEEK PROGRAMMES





















టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్లీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



**TSAT.TV**
**SEPTEMBER 2026**
Vol. VIII, Issue 46
**http:softnet.telangana.gov.in**

## ఇ-మ్యాగజైన్

**పతకాల పంట పండిస్తున్న తెలంగాణ, క్రీడలకు కొత్త దిశ**



ఆసియా క్రీడల వేదికపై తెలంగాణ క్రీడా ప్రతిభ మరోసారి మెరిసింది.

పెద్దపల్లికి చెందిన ఆర్చర్ చికితా రావు కాంపౌండ్ ఆర్చరీలో రెండు స్వర్ణాలతో సత్తా చాటారు. దీంతో నేరుగా ఒలింపిక్స్ కు అర్హత సాధించి తెలంగాణ క్రీడావైభవాన్ని ఆవిష్కరించారు. హైదరాబాద్‌కు చెందిన షూటర్ ఈషా సింగ్ 25 మీటర్ల పిస్టల్‌లో రజతం సాధించగా, ఈ విజయాలు వ్యక్తిగత ప్రతిభకు ప్రతీకలే కాదు.. తెలంగాణలో క్రీడలకు పెరుగుతున్న ప్రాధాన్యానికి నిదర్శనం. క్రీడలపై యువతలో ఆసక్తిని పెంచడంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత చొరవ కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీని హైదరాబాద్‌కు రప్పించడమే కాకుండా స్వయంగా ప్రదర్శన మ్యాచ్‌లో పాల్గొనడం, ప్రతిభావంతులైన ప్రభుత్వ స్కూల్ పిల్లలకు మెస్సీ బృందంతో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించడం యువతకు స్ఫూర్తినిచ్చింది. క్రీడల్లో తెలంగాణ పేరు నిలబెట్టే ప్రతిభకు గుర్తింపుతో పాటు భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ నుంచి పలు కీలక చర్యలు చేపట్టింది. టీమ్ ఇండియా క్రికెటర్..... మహమ్మద్ సిరాజ్‌కు, రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ స్థాయి గ్రూప్-I ఉద్యోగంతో పాటు ఇంటి స్థలం, కల్పించింది. వీరే కాక అగసర నందిని, నిషికా అగర్వాల్, ధనుష్ శ్రీకాంత్ తదితర క్రీడాకారులకు వివిద ప్రోత్సాహకాలు అందించింది. క్రీడాకారుల ప్రతిభను చిన్ననాటి నుంచే గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మౌలిక వసతులు, శిక్షణ, ప్రోత్సాహకాలపై దృష్టి సారిస్తోంది. గచ్చిబౌలిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్ ఏర్పాటుతో అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణకు బాటలు వేస్తోంది. 2026-27లో క్రీడా రంగానికి రూ.500 కోట్ల కేటాయింపుతో పాటు, ప్రముఖ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. అంతర్జాతీయ శిక్షణ, స్పోర్ట్స్ ఇన్సూరెన్స్, వైద్య సహాయం నుంచి ఉద్యోగ అవకాశాల వరకు క్రీడాకారుడికి దీర్ఘకాలిక కెరీర్ భద్రత కల్పించే అంశాలను తెలంగాణ కొత్త స్పోర్ట్స్ పాలసీలో చేర్చడం ద్వారా 'పతకం సాధిస్తే ప్రభుత్వం అండగా ఉంటుంది' అనే నమ్మకాన్ని యువ క్రీడాకారుల్లో పెంచే ప్రయత్నం జరుగుతోంది. ఈరోజు ఆసియా వేదికపై తెలంగాణ బిడ్డలు ఎగరేసిన జెండా, రేపు ఒలింపిక్స్ పతకాల వేదికపై మరింత ఎత్తుకు ఎగరాలి. పతకాలు గెలిచే క్రీడాకారులను తయారు చేయడమే కాదు.. ప్రతి పల్లెలోనూ ప్రతిభను గుర్తించి, ప్రతి మైదానాన్నీ అవకాశంగా మార్చాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం. తెలంగాణ క్రీడా భవిష్యత్తు స్వర్ణమయం కావాలని ఆశిద్దాం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్‌బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరంట్ అఫైర్స్: ఆగస్ట్ 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: స్లీప్ అప్నియాను నిర్లక్ష్యం చేస్తున్నారా?
- మనోమిత్ర: మధ్య వయస్సులో మానసిక సంక్షోభం...?
- రైతుమిత్ర: వరి విత్తనోత్పత్తిలో మెళకువలు


### RRB

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 04

### TGPSC AEE

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 05

### GENERAL STUDIES

పిల్లలను తల్లిదండ్రులు చూసే విధానం వారి ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తనపై ప్రభావం చూపుతుందని సీనియర్ సైకాలజిస్ట్...

Continued on Page 08

### AROGYAMITHRA

వివిధ ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా టి-సాట్ 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటీ...

Continued on page 14

### MANOMITHRA

యాసంగిలో అధిక దిగుబడి పొందడానికి ముందస్తు ప్రణాళిక అవసరమని వ్యవసాయ శాస్త్రవేత్త ఎన్. నవత తెలియజేశారు. ఈ ....

Continued on page 15

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఆసియా క్రీడల్లో తెలంగాణ క్రీడాకారిణి చికితారావుకు డబుల్ గోల్డ్, 2028 ఒలింపిక్స్ అర్హత.



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టులకు సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను సెప్టెంబర్ 28న విడుదల చేసింది. రోడ్లు–భవనాల శాఖలో ఏఈఈ (సివిల్) పరీక్ష నవంబర్ 6, 7 తేదీల్లో, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి సంబంధించిన అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ పరీక్ష అక్టోబర్ 26న కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించనున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన అభ్యర్థులు పరీక్ష తేదీలను అనుసరించి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

## ఆసియా క్రీడల్లో హైదరాబాద్ షూటర్ ఈషా సింగ్‌కు రజతం



హైదరాబాద్‌కు చెందిన భారత షూటర్ ఈషా సింగ్ ఆసియా క్రీడల్లో మహిళల 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో రజత పతకం సాధించింది. సెప్టెంబర్ 28న జరిగిన ఫైనల్లో టైబ్రేకర్ వరకు పోరాడిన ఈషా స్వల్ప తేడాతో స్వర్ణాన్ని కోల్పోయి రెండో స్థానంలో నిలిచింది. ఆసియా క్రీడల్లో తెలంగాణకు చెందిన క్రీడాకారుల పతకాల పరంపరలో ఈషా రజతం కూడా కీలకంగా నిలిచింది.

## ఇన్‌సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్–2, అక్టోబర్ 7 నుంచి దరఖాస్తులు



తెలంగాణలో ఇప్పటికే ప్రభుత్వ, స్థానిక సంస్థలు, టీజీఆర్ఈఐఎస్, సంక్షేమ గురుకులాలు, మోడల్ స్కూళ్లు తదితర ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీ టెట్–2026 రెండో విడత నోటిఫికేషన్ వెలువడింది. అక్టోబర్ 7 నుంచి 16 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష నవంబర్ 16 నుంచి 21 వరకు జరుగుతుంది. ఈ పరీక్ష ప్రధానంగా ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీసు కొనసాగింపు, పదోన్నతులకు అవసరమైన టెట్ అర్హత కోసం నిర్వహిస్తున్నారు; ఇది నేరుగా కొత్త నియామకానికి చెల్లుబాటు కాదని అధికారులు తెలిపారు

## జలమండలిలో 130 మేనేజర్ ఉద్యోగాలు, అక్టోబర్ 17 వరకు దరఖాస్తులు



హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డులో 130 మేనేజర్ (ఇంజినీరింగ్) పోస్టుల భర్తీకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్రియ ప్రారంభించింది. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాల్లో అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబర్ 23న ప్రారంభమైన దరఖాస్తుల ప్రక్రియ అక్టోబర్ 17 వరకు కొనసాగుతుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా హైదరాబాద్ జలమండలిలో ఇంజినీరింగ్ మానవ వనరుల భర్తీ చేపడుతున్నారు

“శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే ప్రశంసించాలి” – చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## టీజీపీఎస్సీ ఏఈ పరీక్షలకు తేదీలు ఖరారు



పెద్దపల్లి జిల్లా సుల్తాన్‌పూర్‌కు చెందిన ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితారావు ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణ పతకాలతో సత్తా చాటింది. సెప్టెంబర్ 30న మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో జ్యోతి సురేఖ, ప్రీతికా ప్రదీప్‌తో కలిసి చైనాను ఓడించి స్వర్ణం సాధించిన చికిత.. అదే రోజు సాహిల్ జాదవ్‌తో కలిసి మిక్స్డ్ కాంపౌండ్ టీమ్‌లోనూ బంగారు పతకం గెలిచింది. మిక్స్డ్ టీమ్ విజయం ద్వారా 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ కాంపౌండ్ ఆర్చరీకి భారత్‌కు కోటా స్థానం లభించింది.

## హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం.1,721 డిగ్రీలు, 300 పీహెచ్‌డీలు



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం 26వ స్నాతకోత్సవం అక్టోబర్ 1న నిర్వహించింది. వివిధ విభాగాల్లో మొత్తం 1,721 డిగ్రీలను ప్రదానం చేయగా, ఇందులో 300 పీహెచ్‌డీలు ఉన్నాయి. విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 178 పతకాలు అందజేశారు. స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ సమీర్ వి. కామత్ రక్షణ సాంకేతికతలో స్వదేశీ పరిశోధన, విశ్వవిద్యాలయాలు–పరిశ్రమల మధ్య సహకారం ప్రాధాన్యాన్ని వివరించారు

## తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు హాల్‌టికెట్లు, అక్టోబర్ 11 నుంచి పరీక్షలు



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 2026 ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. అక్టోబర్ 11 నుంచి 17 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 28న పాఠశాల విద్యాశాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పరీక్షలు జరగనున్నాయి. హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్ష కేంద్రం, తేదీ, సమయాలను ముందుగానే పరిశీలించాలి

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్

- ప్రఖ్యాతిగాంచిన హిందీ సినిమారంగ నేపథ్యగాయని నటి లతా మంగేష్కర్ పుట్టినరోజు – 1929
- ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా జననం – 1895
- ప్రపంచ రాబిస్ డే
- ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ మరణం – 1895
- భారతదేశపు ప్రముఖ షూటింగ్ క్రీడాకారుడు అభినవ్ బింద్రా పుట్టినరోజు (10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌లో మాజీ ప్రపంచఒలింపిక్ ఛాంపియన్) – 1982

"ఏ ప్రాణికీ హాని కలిగించకుండా ఉండటమే ఉత్తమమైన ధర్మం" – బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు



రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో క్యూబ్, సిలిండర్, కోన్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. మాథమాటిక్స్ & రీజనింగ్ లో భాగంగా స్టేట్ మెంట్స్ అండ్ కన్ క్లూజన్, అనాలజీ విత్ నాన్ వర్బల్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

| RRB - ALP |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Dice & Venn Diagrams \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Blood Relations \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-5) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Missing Characters \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Mensuration (Part-5) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Calendars \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Cube, Cuboid, Cylinder, Cone, Sphere (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Intelligence: Space Orientation (Part-1) \|T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Statements & Conclusion, Assumption, Argument, Course Of Action \|T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Cube, Cuboid, Cylinder, Cone, Sphere (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Intelligence :Space Orientation (Part-2) \|T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning: Analogy with Non Verbal (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Cube, Cuboid, Cylinder, Cone, Sphere (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Intelligence : Semantic Series (Part-1) \|T-SAT |
| RRB - ALP - 2026 \| Reasoning : (Statement & Course Of Action, Inference) & Decision Making \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 29

- ప్రముఖ తెలుగు కవి విమర్శకుడు మరియు విద్యావేత్త పేర్వారం జగన్నాథం మరణం – 2008
- ప్రపంచ హృదయ దినోత్సవం

“దుఃఖాన్ని మరిపించగల దివ్యమైన ఔషధం పనిలో నిమగ్నమవడం” - సర్వేపల్లి రాధాకృష్ణన్

All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. కరెంట్ ఎఫైర్స్ లో జాతీయ & అంతర్జాతీయ అంశాలు, ముఖ్యమైన తేదీలు పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. గవర్నెన్స్ లో భాగంగా వికేంద్రికరణ & స్థానిక పాలన పాఠాలతో పాటు ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ లో భాగంగా ఎలక్ట్రికల్ ఏసీ మెషిన్స్, ట్రాన్స్ ఫార్మర్స్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.




## Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE-2026 PAPER - I \| Governance (public Administration) : వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన(P-4) |
| TGPSC AEE 2026 P - II \| E & E: AC Machines: 3 Phase Induction Motors, Starting & Speed Control (P-2) |
| TGPSC AEE - 2026 PAPER - II \| E & E : AC Machines : Synchronous Generators - Types (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : National Issues (Part-1) (March 2026) \| T-SAT |
| TGPSC AEE-2026 PAPER - I \| Governance (public Administration) : వికేంద్రీకరణ మరియు స్థానిక పాలన(P-5) |
| TGPSC AEE 2026 P-II \| E & E: AC Machines: Synchronous Generator Regulation Parallel Operation (P-4) |
| TGPSC AEE - 2026 PAPER - II \| Electrical & Electronics : AC Machines : Synchronous Motors (Part-5) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : National Issues (Part-2) (March 2026) \| T-SAT |
| TGPSC AEE-2026 PAPER - I \| Public Policy: ప్రభుత్వ విధానాల తయారీ, విధాన ప్రక్రియ \| T-SAT |
| TGPSC AEE 2026 P - II \| E&E: Utilization- Illumination Definition, Laws of Illumination & MSCP (P-1) |
| TGPSC AEE 2026 P - II \| E & E: Utilization - Utilization of Electric Lamps (Part-2) \|\| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : International Issues (Part-1) (March 2026) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : International Issues (Part-2) (March 2026) \| T-SAT |
| TGPSC AEE-2026 PAPER - I \| Public Policy: ప్రభుత్వ విధానం అమలు - ఆచరణ \| T-SAT |
| TGPSC AEE- 2026 PAPER- II \| EE: Electrical Machines- Transformers- Equivalent Circuit, Phase diagram |
| TGPSC AEE - 2026 PAPER - II \| EE: Electrical Machines - Tests, Parallel Operation, Auto Transformer |
| TGPSC AEE-2026 PAPER - I \| Public Policy: విధాన మూల్యాంకనం - ఫీడ్ బ్యాక్ \| T-SAT |

"జీవితంలో వైఫల్యాలూ భాగమని భావించగలిగినప్పుడే వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోగలుగుతాం" - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : Important Days (April 2026) \| T-SAT |
| TGPSC AEE 2026 P - II \| E & E: Electrical Machines - Three Phase Trasformer, Connections \| T-SAT |
| TGPSC AEE 2026 P - II \| E & E: DC Machines - Types, Windings, Losses, Efficency (Part-1) \| T-SAT |
| TGPSC AEE-2026 PAPER - I \| Public Policy: సామాజిక పరిస్థితులు \| T-SAT |
| TGPSC AEE 2026 P - II \| E & E: DC Machines - Types, Windings, Losses, Efficency (Part-2) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - II \| Electrical & Electronics: DC Motors Speed Control Testing ( Part-3) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : Telangana Issues (April 2026) \| T-SAT |
| TGPSC AEE-2026 PAPER - I \| Public Policy: ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలు \| T-SAT |
| TGPSC AEE 2026 P - II \| E & E: Analog and Digital Electronics - Types of Diodes and Applications |
| TGPSC AEE - 2026 PAPER - I \| Current Affairs : National Issues (Part-1) (April 2026) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - II \| E & E: Measurement - Error Analysis, Measuring Instruments \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు సెప్టెంబర్ 30

- ప్రపంచ రోజ్ డే (క్యాన్సర్ రోగులకు)
- స్వాంతంత్ర్య సమరయోధుడు, రచయిత, కళాకారుడు మరియు నాటక కర్త అడివి బాపిరాజు మరణం – 1952
- భారత మాజీ టెస్ట్ క్రికెట్ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడి మరణం – 2011
- ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త మైకేల్ ఫెరడే జననం – 1791

“ప్రశ్నించడం మానేస్తే బానిసత్వానికి అలవాటు పడుతున్నట్లే” - బి. ఆర్. అంబేద్కర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## టూరిజం అండ్ మేనేజ్ మెంట్ : ప్రత్యేక అవగాహన తరగతులు

టూరిజం అండ్ మేనేజ్ మెంట్ కోర్సుల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఎనిమిది నుండి ఎనిమిది గంటల ముప్పై నిముషాల వరకు, విద్య ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి తొమ్మిది గంటల ముప్పై నిముషాల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ ఇన్ టూరిజం, టూరిజం సర్వీసెస్ అండ్ ఆపరేషన్స్, టూరిజం ప్లానింగ్ & డెవలప్మెంట్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.




| Tourism & Travel Management |
|---|
| Tourism & Travel Management: Module 21 \| Transport System In Tourism (Roadways , Railways) \| T-SAT |
| Tourism & Travel Management: Module 22 \| Accommodation Sector \| T-SAT |
| Tourism & Travel Management: Module 23 \| Tourism Services And Operations \| T-SAT |
| Tourism & Travel Management: Module 24 \| Role Of It & Digital Platforms In Tourism \| T-SAT |
| Tourism & Travel Management: Module 25 \| Tourism Infrastructure & Policy \| T-SAT |
| Tourism & Travel Management: Module 26 \| Tourism Planning & Development \| T-SAT |
| Tourism & Travel Management: Module 27 \| Tourism Marketing Basics \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 01

- కాంగ్రెస్ నాయకుడు మాధవరావు సింధియా మరణం – 2001
- సాగర హారామ్ నిరసన (తెలంగాణ మిలియన్ మార్చ్) – 2012
- అంతర్జాతీయ అనువాద దినోత్సవం
- శివనాథ్ శాస్త్రి (మత మరియు సామాజిక సంస్కర్త) మరణం – 1919
- ముహమ్మద్ అలీ కురీన్ చాగ్లా జన్మదినం (భారత న్యాయవాది, దౌత్యవేత్త & బొంబాయి హైకోర్టు మాజీ ప్రధాన
- పివి నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు – 1971
- తెలుగు చిత్ర దర్శకుడు రేలంగి నరసింహారావు పుట్టినరోజు - 1951

"పరిస్థితులు ఎలా ఉన్నా మనం మనలా ఉండగలగడమే మన బలం" - నెల్సన్ మండేలా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఉద్యోగార్థుల సన్నద్ధతకు టి-సాట్ 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్'

ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా చదువుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా 'జనరల్ స్టడీస్ ఫర్ ఆల్' పేరుతో టి-సాట్ ప్రత్యేక డిజిటల్ తరగతులను రూపొందించింది. పరీక్షా విధానం, అంశాల వారీ విశ్లేషణ, తరచూ అడిగే ప్రశ్నలపై వివరణతో పాటు సబ్జెక్ట్ నిపుణుల సూచనలను ఈ కార్యక్రమాల ద్వారా అందిస్తోంది. ఇందులో భాగంగా ఈ వారం ఇండియన్ జియోగ్రఫీ, ప్యూర్ మాథ్స్, ఇంగ్లీష్, తెలంగాణ హిస్టరీ పై నిపుణులతో ప్రత్యేక పాఠాలను టి-సాట్ ప్రసారం చేసింది. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పరిజ్ఞానాన్ని అందిస్తూ, వారి పరీక్షా సన్నద్ధతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.




## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Social Exclusion - Terrorism (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Coordinate Geometry \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Drugs Abuse (మాదకద్రవ్యాలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Areas and Perimeters (Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| World Geography - Continents (ఖండాలు) \| General Studies for All C.E \| T-SAT |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-3) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Yuvatha Andolanalu \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Areas and Perimeters (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| World Geography - Geomorphology (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-4) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - NCRB Report \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths - Areas and Perimeters (Part-3) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| World Geography - Geomorphology (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - రేచర్ల పద్మనాయకులు \|\| General Studies for All CE \|\| T-SAT |
| Indian Geography - భారతదేశం - ఉనికి \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Pure Maths - Volumes & Surface Areas (Part-1) \| GS for All CE \| T-SAT |
| General English - Introduction & Parts of Speech Nouns \| General Studies for all Competitive Exams |

"చెడుగా ఆలోచించే గుణమే సగం సమస్యలకు కారణం" - రవీంద్రనాథ్ ఠాగూర్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-1) \|\| General Studies for All CE |
| Indian Geography - Location & Physical Setting of India (భారతదేశం - విస్తీర్ణం) \| GS for All \| T-SAT |
| Pure Maths - Volumes & Surface Areas (Part-2) \| GS for All CE \| T-SAT |
| General English- Introduction&Parts of Speech – Pronouns \| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-2) \|\| General Studies for All CE |
| Pure Maths - Volumes & Surface Areas (Part-3) \| GS for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-3) \|\| General Studies for All CE |
| Indian Geography - Physiographic Divisions Of India (భారతదేశం - నైసర్గిక స్వరూపం) \| GS for All \|TSAT |
| General English - Introduction & Parts of Speech - Verbs \| General Studies for All CE \| T-SAT |

# Telangana Police Recruitment Board

| |
|---|
| TGPRB - 2026 \| General English - Verb (Part-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : Mughal Empire (మొఘల్ సామ్రాజ్యము) (పార్ట్-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - జయభారత్ రెడ్డి కమిటీ మరియు సుందరేషన్ కమిటీ \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : Demography (జనాభా) (పార్ట్-2) \| T-SAT |
| TGPRB - 2026 \| General English - Tenses (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : Mughal Empire (మొఘల్ సామ్రాజ్యము) (పార్ట్-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - GO 610 \| T-SAT |
| TGPRB - 2026 \| Disaster Management - Concept Of Disaster Management \| T-SAT |
| TGPRB - 2026 \| General English - Tenses (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - Griglanic Committee \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : Mughal Empire (మొఘల్ సామ్రాజ్యము) (పార్ట్-3) \| T-SAT |
| TGPRB - 2026 \| Disaster Management - భారతదేశంలో విపత్తులు సమీక్ష (పార్ట్-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : Mughal Empire (మొఘల్ సామ్రాజ్యము) (పార్ట్-4) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - Naxalite Movement (నక్సలైట్ ఉద్యమం) \| T-SAT |
| TGPRB - 2026 \| Disaster Management - ప్రపంచంలో విపత్తులు సమీక్ష (పార్ట్-2) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# Telangana Police Recruitment Board

| |
|---|
| TGPRB - 2026 \| Indian Geography : INDIA - ELECTRCITY \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude : Arithmetic - Aligations (Part-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : ఢిల్లీ సుల్తానులు - లోడి వంశం \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - పంచసూత్ర పథకం \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : Agriculture (వ్యవసాయం) (పార్ట్-1) \| T-SAT |
| TGPRB - 2026 \| General English - Introduction \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : భక్తి - సూఫీ ఉద్యమాలు (పార్ట్-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - రాష్ట్రపతి ఉత్తర్వులు ఆర్టికల్ 371-డి (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : Agriculture (వ్యవసాయం) (పార్ట్-2) \| T-SAT |
| TGPRB - 2026 \| General English - Verb (Part-1) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) : భక్తి - సూఫీ ఉద్యమాలు (పార్ట్-2) \| T-SAT |
| TGPRB - 2026 \| Telangana Movement - రాష్ట్రపతి ఉత్తర్వులు ఆర్టికల్ 371-డి (Part2) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian Geography : Demography (జనాభా) (పార్ట్-1) \| T-SAT |

## పోటీ పరీక్షలకు కరెంట్ అఫైర్స్ కీలకం




అన్ని పోటీ పరీక్షలకు సరిపోయేలా జాతీయ, అంతర్జాతీయ, ఆర్థిక, మరియు క్రీడా అంశాలతో కూడిన కరెంట్ అఫైర్స్ పాఠాలను అందిస్తోంది టి-సాట్. యూపీఎస్సీ, గ్రూప్స్, బ్యాంకింగ్, ఎస్సెస్సీ, రైల్వే వంటి అన్ని రకాల పరీక్షల అభ్యర్థులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఇందులో భాగంగా గతవారం సెప్టెంబర్ నెలలోని ముఖ్యమైన తేదీలు, వాటి ప్రాధాన్యతను విషయ నిపుణులు అభ్యర్థులకు వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ కరెంట్ అఫైర్స్ పాఠాలను సద్వినియోగం చేసుకొని విజయాన్ని సాధించవచ్చు.

"మనకు చాలా విజ్ఞానం ఉందని గర్వించడం అంతటి అజ్ఞానం మరోటి లేదు" - ఫ్రాంక్లిన్


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## EMPLOYMENT News

ఈ వారం విడుదలైన ముఖ్య ఉద్యోగ, ప్రవేశ నోటిఫికేషన్లు ఇవే.. కెనరా బ్యాంక్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ తదితర సంస్థల్లో పలు పోస్టుల దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

తెలంగాణ ప్రభుత్వం - పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ది శాఖలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో ఎకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, సోలార్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్, ఆటోమొబైల్ టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, మొబైల్ టెక్నీషియన్, కంప్యూటర్ హార్డ్ వేర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు



**మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9133908000, 9133908111, 9133908222, 9948466111.**

## EMPLOYMENT News

- కెనరా బ్యాంక్ లో అప్రెంటిస్ పోస్టులు
- గురుగ్రామ్ – రైట్స్ లిమిటెడ్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ లో హెడ్ కానిస్టేబుల్ పోస్టులు
- షిల్లాంగ్ - అస్సాం రైఫిల్స్ లో వారెంట్ ఆఫీసర్ పోస్టులు
- రూర్కెలా - స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ పోస్టులు
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్ (గ్రేడ్-1) పోస్టులు
- ముంబై - టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో ఫ్యాకల్టీ పోస్టులు
- గోరఖ్ పూర్ - ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్ పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు- నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (RRB NTPC)లో గ్రాడ్యుయేట్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## EMPLOYMENT News

- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు - నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లో అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో స్పెషలిస్ట్ గ్రేడ్ - 2 & 3, అసిస్టెంట్ ఎడిటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పబ్లిక్ లా ఆఫీసర్ పోస్టులు
- కెనరా బ్యాంక్ లో అప్రెంటిస్ పోస్టులు
- గురుగ్రామ్ – రైట్స్ లిమిటెడ్ లో డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- ఇండో - టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ లో హెడ్ కానిస్టేబుల్ పోస్టులు
- షిల్లాంగ్ - అస్సాం రైఫిల్స్ లో వారెంట్ ఆఫీసర్ పోస్టులు
- రూర్కెలా - స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ట్రేడ్ అప్రెంటిస్ పోస్టులు
- ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ లో అసోసియేట్ ఇంజినీర్ పోస్టులు
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్ (గ్రేడ్-1) పోస్టులు
- ముంబై - టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లో ఫ్యాకల్టీ పోస్టులు
- గోరఖ్ పూర్ - ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ప్రొఫెసర్ పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు- నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (RRB NTPC)లో గ్రాడ్యుయేట్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- న్యూఢిల్లీ - డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ - డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైకలాజికల్ రీసెర్చ్ లో ఐటీఐ అప్రెంటిస్ పోస్టులు
- ఉద్యోగం: నాగ్ పూర్ - మినరల్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్ లో నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, లా ఆఫీసర్, స్పెషలిస్ట్ గ్రేడ్-2 పోస్టులు
- జంషెడ్ పూర్ - సీఎస్ఐఆర్ - నేషనల్ మెటలర్జికల్ ల్యాబోరేటరీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్, సైంటిఫిక్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ పోస్టులు
- బాలాసోర్ - డి.ఆర్.డి.వో. ప్రూఫ్ అండ్ ఎక్స్ పరిమెంటల్ ఎస్టాబ్లిష్ మెంట్ లో అప్రెంటిస్ పోస్టులు
- భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- ముంబై పోర్ట్ అథారిటీలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డిప్యూటీ మెటీరియల్స్ మేనేజర్ తదితర పోస్టులు
- రాజస్థాన్ - సీఎస్ఐఆర్-సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టులు
- నోయిడా - బ్రాడ్ కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్ ఇండియాలో రెసిడెన్షియల్ సూపర్ వైజర్, కిచెన్ అటెండెంట్, డ్రైవర్ తదితర పోస్టులు
- హైదరాబాద్ - నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాలో లీగల్ కన్సల్టెంట్ పోస్టులు
- బిలాయి స్టీల్ ప్లాంట్ - స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో ట్రేడ్ అప్రెంటిస్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ పోస్టులు
- బెంగళూరు - సెంట్రల్ పవర్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో టెక్నికల్ అటెండెంట్, మల్టీ టాస్కింగ్ స్టాఫ్, అసిస్టెంట్ పోస్టులు
- డెహ్రాడున్ - ఇండియన్ మిలటరీ అకాడమీలో టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు ప్రవేశాలు
- న్యూఢిల్లీ - నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ఇంజినీర్ పోస్టులు
- కోల్ కతా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ – సెంట్రల్ మార్కెటింగ్ ఆర్గనైజేషన్ అండ్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ డివిజన్ లో యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 02

- ప్రపంచ శాఖాహారం దినోత్సవం
- అంతర్జాతీయ సంగీత దినోత్సవం – 1975
- జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినం
- సంఘసంస్కర్త రఘుపతి వెంకటరత్నంనాయుడు జననం – 1862
- భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) స్థాపించబడింది – 2000
- హోమ్‌రూల్ ఉద్యమకర్త అనీ బిసెంట్ జననం – 1847
- ఇండియన్ మిలిటరీ అకాడమీ రైజింగ్ డే – 1932
- భారత సుప్రీంకోర్టు నెలకొల్పబడింది – 1935
- తెలుగు సినిమా హాస్యనటుడు అల్లు రామలింగయ్య జననం – 1922
- తెలుగు చిత్ర హాస్యనటుడు రమణారెడ్డి పుట్టినరోజు – 1921
- దక్షిణ భారత సినిమా నటుడు శివాజీ గణేశన్ జననం - 1928

## ఆరోగ్యమిత్ర: స్లీప్ అప్నియాను నిర్లక్ష్యం చేస్తున్నారా?



నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోవడం వల్ల ఆక్సిజన్ తగ్గి, రక్తపోటు, గుండె, మెదడుపై ప్రభావం పడే ప్రమాదం ఉందని సీనియర్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ టిఎల్ఎన్ స్వామి గారు వివరించారు.స్లీప్ అప్నియా అంటే నిద్రలో శ్వాస కొంతసేపు ఆగిపోయి, మళ్లీ మొదలయ్యే పరిస్థితి అని డాక్టర్ టిఎల్ఎన్ స్వామి గారు తెలిపారు. గురక, ఉదయం తలనొప్పి, పగటిపూట తీవ్రమైన నిద్రమత్తు, నిద్రపోయినా ఉదయం ఫ్రెష్‌గా అనిపించకపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని చెప్పారు.అధిక బరువు ఉన్నవారిలో మాత్రమే కాకుండా సన్నగా ఉన్నవారిలో కూడా స్లీప్ అప్నియా వచ్చే అవకాశం ఉందని, మెడ చుట్టుకొలత ఎక్కువగా ఉండటం, ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, మద్యం లేదా నిద్రమాత్రలు వాడటం వంటి అంశాలు సమస్యను పెంచవచ్చని వివరించారు. పిల్లల్లో కూడా స్లీప్ అప్నియా వచ్చే అవకాశం ఉందని, వారి నిద్రలో కనిపించే లక్షణాలను తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.స్లీప్ అప్నియా కారణంగా రక్తంలో ఆక్సిజన్ పదేపదే తగ్గడం వల్ల శరీరంలోని ముఖ్యమైన అవయవాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, అధిక రక్తపోటు, గుండె సమస్యలు, గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాలు పెరగవచ్చని డాక్టర్ వివరించారు. పగటిపూట వచ్చే తీవ్రమైన నిద్రమత్తు డ్రైవింగ్ సమయంలో ప్రమాదకరంగా మారవచ్చని, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మూడ్ మరియు రోజువారీ పనితీరుపై కూడా ప్రభావం ఉండవచ్చని తెలిపారు. స్లీప్ అప్నియాను నిర్ధారించడానికి స్లీప్ స్టడీ లేదా పాలిసోమ్నోగ్రఫీ వంటి పరీక్షలు ఉపయోగపడతాయని, కొన్ని సందర్భాల్లో


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

ఇంట్లో చేసే స్లీప్ అప్నియా పరీక్షలు కూడా ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. సమస్య తీవ్రతను పరీక్షల ఆధారంగా నిర్ణయించి, అవసరాన్ని బట్టి CPAP వంటి చికిత్సలను అందిస్తారని చెప్పారు.బరువు తగ్గడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, నిద్రపోయే విధానాల్లో మార్పులు చేయడం వల్ల కొంతమందిలో స్లీప్ అప్నియా తగ్గే అవకాశం ఉందని, CPAP ఉపయోగించలేని వారికి ఇతర చికిత్సా మార్గాలు కూడా ఉన్నాయని డాక్టర్ తెలిపారు. స్లీప్ అప్నియాను సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేయకుండా, లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు.చివరగా, గురకను సాధారణ సమస్యగా తీసుకోకుండా, నిద్రలో శ్వాస ఆగడం, పగటిపూట తీవ్రమైన నిద్రమత్తు, ఉదయం అలసట లేదా తలనొప్పి వంటి లక్షణాలను గుర్తించి సరైన సమయంలో వైద్య సలహా తీసుకోవాలని డాక్టర్ టివిఎన్ స్వామి గారు సూచించారు.

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 03

- మహాత్మా గాంధీ జయంతి – 1869
- భారతదేశ స్వాతంత్ర్యసమరయోధుడు మరియు రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జననం – 1904
- అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవం / అంతర్జాతీయ అహింసా దినం
- రాజా రవివర్మ (చిత్రకారుడు, కళాకారుడు) మరణం – 1906
- తమిళనాడుకు చెందిన భారత రాజకీయనాయకుడు, భారత రత్న పురస్కార గ్రహీత కె.కామరాజ్ మరణం - 1975

### మనోమిత్ర: మధ్య వయస్సులో మానసిక సంక్షోభం…?




40–60 ఏళ్ల మధ్య ఉద్యోగం, ఆర్థిక బాధ్యతలు, పిల్లల భవిష్యత్తు, కుటుంబ సమస్యలు, ఆరోగ్యంపై భయాలు వంటి కారణాలతో చాలామంది తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనం, నిరాశను ఎదుర్కొంటున్నారని క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ వెంకటసుబ్బయ్య చెన్నంశెట్టి గారు వివరించారు. మధ్య వయస్సులో “జీవితంలో ఏదో కోల్పోయాను” అనే భావన, పనులపై ఆసక్తి తగ్గడం, కోపం మరియు చిరాకు పెరగడం, ఒంటరితనం, ఆత్మవిశ్వాసం తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ఉద్యోగ ఒత్తిడి, రిటైర్మెంట్ భయం, ఆర్థిక సమస్యలు, కుటుంబ మరియు దాంపత్య సమస్యలు, ఇతరులతో పోల్చుకోవడం, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలు మానసిక ఒత్తిడిని మరింత పెంచుతాయని చెప్పారు. నిద్రలేమి, అలసట, ఆందోళన, గుండె దడ వంటి లక్షణాలకు మానసిక కారణాలతో పాటు శారీరక కారణాలు కూడా ఉండవచ్చని వివరించారు. డిప్రెషన్ లేదా ఆందోళన లక్షణాలు కొనసాగితే నిపుణుడిని సంప్రదించాలని సూచించారు. మద్యం, పొగతాగడం వంటి అలవాట్లతో ఒత్తిడిని తగ్గించుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. వ్యాయామం, మంచి నిద్ర, సరైన ఆహారం, ధ్యానం, యోగా, శ్వాసాభ్యాసాలు మానసిక ఆరోగ్యానికి సహాయపడతాయని తెలిపారు. కుటుంబ సభ్యులు ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించి, అవసరమైనప్పుడు క్లినికల్ సైకాలజిస్టును సంప్రదించడంలో సహకరించాలని సూచించారు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation…

## రైతుమిత్ర: వరి విత్తనోత్పత్తిలో మెళకువలు



పంట పెరగాలన్న, దిగుబడి రావాలన్న నాణ్యమైన విత్తనాలు అవసరమని వివరిస్తూ, విత్తనోత్పత్తి ప్రాముఖ్యత గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. సతీష్ చంద్ర తెలియజేసారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో వరి విత్తనోత్పత్తిలో మెళకువలు అనే అంశంపై మాట్లాడుతూ విత్తన శుద్ధి చేసే పద్ధతులు, విత్తన మోతాదు, ఎంపిక గురించి తెలిపారు. అదేవిధంగా వరి విత్తనం వేసుకోవడానికి అనుకూలమైన సమయం ఏంటో వివరించారు. వరి పొలంలో నారుమడి తయారీ, నేల ఎంపిక గురించి, తెగుళ్లు, చీడపీడలు, కలుపు నివారణ చర్యలు, సరైన నీటి యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తలపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. పంట సాగుకు నాణ్యమైన రసాయన ఎరువులను వినియోగించడం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చునని తెలిపారు.

## చరిత్రలో ఈ రోజు అక్టోబర్ 04

- ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం
- ప్రపంచపు మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్-1 ని సోవియట్ రష్యా ప్రయోగించింది – 1957
- మ్యాక్స్  ప్లాంక్ జర్మన్ భౌతిక శాస్త్రవేత్త, క్వాంటం ఫిజిక్స్ యొక్క మార్గదర్శకుడు, మరణం – 1947



“ఏ ప్రాణికీ హాని కలిగించకుండా ఉండటమే ఉత్తమమైన ధర్మం” – బుద్ధుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

అక్టోబర్ 05th

RYTHUMITRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 08th

MANOMITHRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 09th

AAROGYAMITRA

04:00PM – 05:00PM

అక్టోబర్ 10th

VYAVASAYAM

04:00PM – 05:00PM



"శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే ప్రశంసించాలి" – చాణక్యుడు

All Rights Reserved. Copy-

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| అక్టోబర్ 06th | అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు |
| HORTICULTURE | RRB LOCO PILOT EXAM SPECIAL |
| 04:00PM – 05:00PM | 06:00 AM to 07:00 AM |
| అక్టోబర్ 07th | 07:00 AM to 08:00 AM |
| SAGUCHATTALU | అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు |
| 04:00PM – 05:00PM | TGPRB - 2026 SI & CONSTABLE SPECIAL |
| అక్టోబర్ 11th | 08:00AM – 08:30AM |
| Spoorthy | 08:30PM – 09:00AM |
| 11:00AM – 12:00PM | 09:00AM – 09:30AM |
| అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు | 09:30AM – 10:00AM |
| VYAVASAYAM SPECIAL | అక్టోబర్ 11th |
| 05:00AM – 06:00AM | AAROGYAMITHRA |
| అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు | 11:00AM - 12:00PM |
| TGPSC AEE RECRUITMENT | అక్టోబర్ 11th |
| 06:00AM – 06:30AM | MANOMITHRA |
| 06:30AM – 07:00AM | 12:00PM – 01:00PM |
| 07:00AM – 07:30AM | అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు |
| 07:30AM – 08:00AM | DR. BROAU |
| అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు | 01:00PM – 02:00PM |
| TGPRB - 2026 SI & CONSTABLE SPECILA | అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు |
| 07:00PM – 07:30PM 07:30PM – 08:00PM | CURRENT AFFAIRS |
| 08:00PM – 08:30PM 08:30PM – 09:00PM | 02:30PM – 03:00PM |

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: 2 నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య విద్య |
|---|---|
| అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE<br>08:00AM – 08.30AM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 10:00PM 10:00PM – 11:00PM | అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM<br>07:30PM – 08:00PM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM<br>09:00PM - 10:00PM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE<br>09:30PM – 10.00PM<br>అక్టోబర్ 5th - అక్టోబర్ 11th వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

T-SAT టైమ్స్ E-Magazine from T-SAT NETWORK

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live
YouTube Subscribe — https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook — https://www.facebook.com/tsatnetwork
Follow us on X — https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET